# యాప్పెసాదం

**బృందావనం రంగాచార్యులు**

**యాదిలో** వోరింటికాడ సూసినా సంబరాలే సంబరాలు! మ డు సు లం తా ఉసిమీన నడుత్తున్నట్టు గుండారు. వోడూ బూవిమీద నిలిసి వుండట్టు గనపట్టంలా.

కూరల వోసన, పిండోంటల వోసన గుమ్మున గేమంనిండా దోసపాదు అల్లకంలాగా ముసురు కొంటుండది.

పంచాంగపు బాపనయ్యోరు మాంచి నిగా మీదుండడు. ఆయనకి పూవిరాడే తీరిగ్గూడా లేనట్టుగుండది. గడపగడపకీ యెక్కి దిగు తుండడు. పావం! కట్టానికి తగ్గట్టు కాత్తో కూత్తో దక్కుతుందో! లేదో! యెవారంజూత్తే బాగనే వొడుచుకుంటుండట్టు గనిపిస్తావుండాడు.

కుర్రగుంటలంతా కొత్త దిరుసులు దొడిగి ఠమాశగా జోరుమీద సావ్వారి జేత్తుండరు. కల్లాకపటం లేనోళ్లు. కబుర్లతో వళ్లు మరిసి పోయి కళ్లప్పగించి ఒకళ్లనొకళ్లు జూచుకుం టుండరు. ఆళ్లదో పిచ్చిమాలోకం!

తస్సగొయ్యా! యాడుందోగాని బిస—ఉగాది పండగనంగానే జొన్నబువ్వ వుడికినట్లు పెతోడి గుండెలు గుబగుబ పొంగిపోతయి. అదేమి సిత్తరమో!

ఆరోజు సూరీడుగూడా కొత్తకొత్తగా యెలుగుతుండడు.

గుడ్డలకొట్టు, కిట్టయ్యకీ రోజంతా యీది యీదికీ, దుకాణం కాడికీ అగెత్తడంతోటే సరి పోతుండది. సోగ్గా వుండ పేటంచు గుడ్డలన్నీ పెళపెళ మంటుండయి. సుట్టూ గుడ్డలు బరిచి సూపిస్తా— అరుగు మద్దెగూకుని యింటింటి కాడ బేరాలు జేసుకుంటుండడు కిట్టయ్య.

కొత్త గుడ్డల నగిషీలు జూత్తా కూతుళ్లూ, అల్లుళ్లూ గుమ్మాల యెనకాల నిలబడి గుసగుస లాడుకొంటుండరు. పెద్దోడి పెల్లినాడు గుట్టి చ్చిన సడ్డీదీసి పొట్టమీన కెగ్గట్టాడు మా బుడ్డోడు. ముద్దొచ్చి, ఆణ్ణెత్తుకుని కూంతె కులుకుతుండా — సుబ్బి సురసుర జూత్తా అవ్వాయిసువ్వలాగా నాకాడినుంచి గిరుక్కున యెనక్కిమల్లి మూతి దిప్పుకుంటా లోనికి బోయింది.

జుట్టుమద్దె యిరుక్కున్న కుంకుడుకాయ పిప్పితో దాని తల సూట్టానికి బలే సోగ్గావుంది. సుబ్బి కళ్లల్లో పెతిరోజూ మోతుబరి రైతు యేసిన నిండు వరికుప్పలాగా కొట్టొచ్చినట్టు కళ్లు బయిర్లు గమ్మించే ఆ సక్కదనమంతా యాడబోయిందో! ఏమో! రోజా సూసేవోడికి వాకే బిత్తర; తత్తర బుట్టకొచ్చింది.

మా పెద్దమ్మాయి మా లచ్చినీ, అల్లుణ్ణీ పండక్కి బిలవమంటే పిలిస్తిని. పెచ్చుబ్బయ్య గోరు అల్లుడి కెత్తకొచ్చిన పేటంచు కండవాలు గాకపోయినా, నా వుసికి దగ్గట్టు నేనూ యేదో కొత్త పంచా, సీరే యెత్తకొస్తిని. నేను జేసిన మోసమేదన్నా వుండదా?

మరి దాని కొరకొర యెవురిమీన? ఎందుకు? సుబ్బికి సూచ్మం దెలియదు. దానిదోవే దాంది. పొద్దు బొడిసినకాణ్ణించి సూత్తుండనుగందా పలకదు, వులకదు — నిప్పులు సెరిగేస్తుండది. నాను జెయ్యగలిగిందేటి?

కడుపు తీపికొద్దీ గొట్టుకుంటుండదిలే — పిచ్చి మొగంది. దానికి మాత్తరం నామీదేమన్నా కచ్చా? పేణాలిడిసేత్తది, గెంటుమొగం దప్పించా నంటే.

వుండాల్సిందే—బిడ్డమీన మొదుసు. వోడు గాదంటాడు? నాకు మాత్తరం లేదూ పేమ? దేనికైనా మడిసైనాక కాత్తె ఆలోశన వుండా లంటా. అంతే. గుడ్డెర్రజేసి నాయేపు యెగాదిగా జూత్తే లాబమేంటి?

కిట్టయ్య కూతురొచ్చిందంట — రాగవులు అల్లుణ్ణి దీసకొచ్చిండంట — ఒక రేత్తిరి కాణ్ణించి గోస, రామసోది. అమ్మినీ, అల్లుణ్ణీ నేనూ పిలిశానుగందా. ఏటోదానిదొక పిచ్చిమేళం. లోపల యేపిటో సుంయి సుంయి మంటుంటే, నా యీపిమీన సురుకు సురుకు మన్నట్టు గుంటుండది. నాకూ మడుసు బాగుండలా. ఎట్ట గుంటదో! ఏవో! పిచ్చికల్లాలు, అమ్మి రాకపోతే పండగేముంది?

అట్లాగే ఆలోచిత్తా మొండిగోడకానుకొని కూకుండాను. మగతనిద్దర్లో కాత్తె రెప్ప మూత బడ్డట్టుగుండది. కళ్లు దెరిసేతలికి సేతిలో వుండ సుట్టపీకెగూడా సుబ్బరంగా ఆరి పూరు కుండది.

"లెగవ్వయ్యోవ్! తలగడుగుతా లెగువు. పొగులే కూరకిపొట్లు బడుతుండవే? ~~యువ్వదిని~~ కాత్తె నడుం వాలుద్దువు గానిలే!" —

సుబ్బి యెదట నిలబడి వుండది. ముదర బండిన మొక్కజొన్న గింజల్లాగా దాని పళ్లు తెల్లగా ముద్దొత్తుండయి. మడిసి యిరగ బూసిన బంతిసెట్టులాగా పకపకలాడుతుండది.

సిత్తరంగా వుండదే యెవ్వారం! ఏదో మాంచి వుశారుమీదనే వుండది.

"ఓయ్! ఓయ్! కూంతే ఆగవోయ్! మాంచి కుశాలు మీదుండవే?" అంటూ లెగిశాను.

"మరియాదగా మాట్లాడివియ్యా! అంటే— అవతల నడవలో అల్లుడు గూకుండడు" అంటా సుబ్బి బుగ్గలు నొక్కుకుండది. వయ్యారంగా వాకాడికొచ్చి నిలబడ్డ సుబ్బి గుండెల్లో అప్పుడు సంతోసం దౌడు దీత్తుండది.

'అద్గదీ యవ్వార' మనుకుంటా, గెడపలో కాలుబెట్టాను. లోపల సూద్దునుగందా! మా మాలచ్చి, అల్లుడు బుచ్చాలు సేతుల్లో యాప్పెసాదం బెడుతుండది, సిలకనవ్వు నవ్వు కుంటా.

ఆయేపు సూట్టానికి సిగ్గేసింది. లోపల్లోపల ముసినవ్వులు నవ్వుకుంటా, దొడ్డిదోవన కుంకుడు నురుగు బిసుగుతున్న సుబ్బికాడికెల్లా, అంతా యాప్పెసాదం మహిమతే అనుకుంటా. ★

---

కూర్చొబెట్టి కళ్ళను తన గుడ్డతో ఒత్తింది. ఆ తర్వాత నీళ్ళుతెచ్చి కళ్ళు కడిగింది కొంత సేపటికి ఆ పిల్ల తేరుకుంది. మళ్ళీ అంతా కలిసి ఆట ప్రారంభించేరు. దూరం నుంచి స్కూల్ టీచరు, చిన్నాన్న గారు ఇదంతా గమనిస్తూనే ఉన్నారు. ఇద్దరూ ఒకరిని చూసి ఒకరు నవ్వు కున్నారు.

"నిష్కల్మషమైన వారి జీవితాలకి, విషగాలి సోకకుండా చూడ వలసిన బాధ్యత మనది" అంటూ టీచర్ నమస్కరించేరు. చిన్నాన్న గారు ప్రతి నమస్కారం చేసేరు. ఆయన కంటిలోంచి ఆనందబాష్పాలు పైకి ఉబికేయి. ఆ సంతోషం లోనే "చిరంజీవి రమణి" అని ఆశీర్వదించేరు. ★